www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 29 జులై 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పెరుగుతున్న గోదావరి ఉధృతి


వరద పరిస్థితి పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో గోదావరి వరద ఉధృతి పెరిగింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. వరద ఉధృతిని స్థానిక తహశీల్దార్ జి.శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సోమవారం పుష్కర ఘాట్ వద్ద పరిస్థితి సమీక్షించారు. ప్రస్తుతం కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి, పుష్కర ఘాట్లకు వరదనీరు చేరింది. లంక గ్రామాలైన కేదార్లంక, నారాయణ లంక, వీధివారి లంక, అద్దంకి వారి లంక పల్లపులంకలో వరద పరిస్థితి తహశీల్దార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంటడిటి కె.జానకిరామయ్య, విఆర్ఒలు వి.రామకృష్ణ, వి.రాముడు, పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అర్జీలను వేగవంతంగా పరిష్కరించే దుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో క్రియాత్మకంగా నాటికి నూరు శాతం సంతృప్తి కొలమానంగా తగు పరిష్కార మార్గాలు చూపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక ద్వారా సుమారుగా 228 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ప్రజల ఫిర్యాదులు, అభ్యంతరాల ను స్వీకరించి వాటిని సంతృప్తికర స్థాయిలో సమర్థవంతంగా పరిష్క రిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేయాలని, బాధ్యతాయు తంగా అర్జీదారుల సమస్యలపై సకాలంలో స్పందిస్తూ అంకితభావంతో పనిచే యాలన్నారు. ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారంపై సంబంధిత అధికారులకు మార్గ నిర్దేశం చేయాలన్నారు. అర్జీదారు లకు ఫిర్యాదు స్థితిపై సమా చారాన్ని 1100 ద్వారా తెలుసు కొనే వెసులుబాటు కల్పించామన్నారు. ఫిర్యాదులు పరిష్కార స్థితిలో ప్రతి స్పంద నను తెలుసుకు నేందుకు ఐవిఆర్ఎస్ డిజిటల్ యాప్ ప్రశ్నావళి ద్వారా తెలుసుకుంటూ సంతృప్తి చెందని పక్షంలో మరల ఆ యొక్క దరఖాస్తు పునరావృతం అవుతుం దన్నారు. కావున నిర్దేశిత గడువులోగా అర్జీలు పరిష్కరిస్తూ అర్జీలు పున రావృతం కాకుండా పరిష్కరిం చాలని ఆదేశించారు ఈ కార్యక్ర మంలో జెసి టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పీడీ మధుసూదన్, వికాస జల మేనేజర్ జీ రమేష్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి

తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం-2007 సమర్థ వంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పిజిఆర్ఎస్‌లో మాట్లా డుతూ భారతీయ సాంప్రదాయ కుటుంబ వ్యవస్థలో పూర్వం పెద్దల నిర్ణయాత్మక శక్తులుగా ఉండి నిర్ణయాలు తీసుకునే వారిని ఉమ్మడి కుటుం బాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా మారడం తరువాతి తరాలకు పెద్దవారితో సాన్ని హిత్యం లోపించడంతో పిల్లలకు పెద్దల ప్రాధాన్యత ఏమిటో తెలియకపోవ డంతో చాలామంది వృద్ధులు తమ పిల్లల నిరాధా రణకు నిర్లక్ష్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో ఒంటరితనంతో ఎన్నో అవమానాలను భరిస్తూ తమ అవసరాలను తీర్చుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. వీరిలో కొందరు జీవిత భాగస్వామిని కోల్పోయిన వారు పిల్లలు లేని పరిస్థితి ఇలా రకరకాలుగా కన్న బిడ్డ దండ్రుల ఆదరణకు నోచు కోకుండా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ సంక్షేమ చట్టం పెద్దల హక్కులను చట్ట ప్రకారం కాపాడుతుంద న్నారు భారత పౌరులందరికీ రాజ్యాంగం కల్పించిన కొన్ని ప్రాథమిక హక్కులు ఉన్నా యని అందుకు వయోవృ ద్ధులు మినహాయింపు కాదన్నారు. వికలాంగుల సీనియర్ సిటిజెన్ల సంక్షేమ శాఖ సంచాలకులు వారి ఆదేశాల మేరకు జిల్లా అధికారులతో కన్సల్టేషన్ సమావేశం నిర్వహించి ఈ యొక్క చట్టం గురించి తెలియజేయాల్సి ఉంద న్నారు. ఆ దిశగా వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ చర్యలు చేపట్టాలన్నారు సమాజంలో వయోవృద్ధుల సంఖ్య 30 శాతానికి పెరుగు తుందన్న ఐక్యరాజ్య సమితి సూచనల మేరకు వయో వృద్ధుల పట్ల పోషణ ఆలన పాలన ఒక ఛాలెంజ్ గా తీసుకొని ప్రభుత్వం ఈ యొక్క చట్టాన్ని రూపొందించిందన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారి భద్రత కోసం ఈ చట్టం రూపొందించబడిందన్నారు ఆస్తి సంపాద నలేని వృద్ధుల రక్షణ కల్పించడానికి డివిజన్ జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కమిటీలను నియమించాలని ఆదేశించిందన్నారు. నిరాధారణ అధికారిగా సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లేదా తత్సమాన అధికారిని నియమించాలని చట్టం సూచిస్తుంది అన్నారు. సెక్షన్ 19 ప్రకారం ప్రతి జిల్లాకు ఒక వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వ పరంగా నెలకొల్పాలన్నారు. ఈ వృద్ధాశ్రమంలో కనీసం 150 మంది వృద్ధులు, అనాథలు పిల్లలు నిరాదరణ గురైన తల్లిదండ్రులు ఉండేలా చూ సుకోవాలన్నారు .ముఖ్యంగా 60 ఏళ్ల పైబడిన వృద్ధులు ,తల్లిదండ్రుల సంరక్షణ,పిల్లలు లేదా వారసులు తల్లిదండ్రుల పట్ల ఆర్థిక సంరక్షణ సహాయం ఇవ్వకపోతే, తల్లి/తండ్రి సీనియర్ సిటిజెన్ ట్రిబ్యునల్ వద్ద ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు ప్రతి జిల్లా డివిజన్ మండల లో ప్రభుత్వం మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తుం దన్నారు. దీని ద్వారా నెలవారీగా సంరక్షణ ఖర్చు రూ 10,000 వరకు చెల్లిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజనుల సంక్షే మ అధికారి శ్రీనివాసు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజయకుమార్‌ను తక్షణం అరెస్ట్ చేయాలి

దళిత, ప్రజా సంఘాల డిమాండ్


డిఎస్పి కార్యాలయం వద్ద దళిత, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

దొనిపాటి మహేష్ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులు అరెస్ట్ కాగా ప్రధాన నిందుతుడు అమలాపురం రాయల్ కాలేజీ ప్రిన్సిపల్ గుత్తుల విజయ కుమార్ ను తక్షణం అరెస్ట్ చేయాలని దళిత, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దళిత, ప్రజా సంఘాల నేతలు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, మాల మహానాడు నాయకుడు గిడ్డ వెంకటేశ్వర్రావు, సిపిఐయం జిల్లా కార్యదర్శి జి.దుర్గారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సెట్టిబత్తుల తులసి, సాధే రమేష్, విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ అమలాపురం డిఎస్పి ని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దొనిపాటి మహేష్ కేసులో తక్షణం ప్రధాన నిందితుడు గుత్తుల విజయ కుమార్ ను అరెస్ట్ చేయవలసిందిగా కోరారు. బాధితుడు మహేష్ కి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రధాన నిందితుడు గుత్తుల విజయ కుమార్ గతంలో డబ్బులు తీసుకున్న మాట వాస్తవమే అని వాటిని తిరిగి ఇచ్చేసాడని ఇంకా కొంత డబ్బు తిరిగి ఇవ్వవలసి ఉందని డిఎస్పి తెలిపారు, అమలాపురం రాయల్ కాలేజీ ప్రిన్సిపల్ గుత్తుల విజయకుమార్ కొంత డబ్బు తిరిగి ఇచ్చినప్పటికీ ఉద్యోగాలు ఇప్పిస్తాను అని చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసిన ముఠాకి ప్రధాన నిందితుడిగా అతనిని పరిగణించాలని దళిత, ప్రజాసంఘాలనేతలు కోరారు. విజయకుమార్ నిర్వాకం వల్లే దొనిపాటి మహేష్ పై హత్య ప్రయత్నం జరిగిందన్నారు. ఈ కారణంగా విజయకుమార్ ను ఈ కేసు లో ప్రధాన నిందితుడిగా చేర్చాలని డిఎస్పిని డిమాండ్ చేశారు. పోలీసులు అమలాపురం రాయల్ కాలేజ్ ప్రిన్సిపల్ గుత్తుల విజయ కుమార్ ను ప్రధాన నిందితుడిగా ఈ కేసులో రాజకీయ వొత్తిడులకు లొంగి చేర్చని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కి పిలుపునిస్తామని దళిత, ప్రజాసంఘాల నేతలు హెచ్చరించారు.

విద్యార్థుల సౌకర్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలు భద్రత అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా యాజమా న్యాలకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వినియోగ దారుల ఫోరం సభ్యులు ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి ఫీజులు వసూలు, విద్యార్థుల బస్సులలో రవాణా భద్రత, స్థానికంగా పాఠ్య నోటు పుస్తకాలు నిర్దేశిత ధరలకు విక్రయించడం, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎస్ఒ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ వినియోగదారుల ఫోరం, ప్రభుత్వం రెగ్యులేటరీ ఫీజులు బోర్డు విధివిధానాల మేరకు ఫీజులను వసూలు చేయాలని సూచించారు. విద్య హక్కు చట్ట ప్రకారం అన్ని పాఠశాలలకు ట్యూషన్ ఫీజు ఒకే విధంగా ఉంటుందన్నారు. ఫీజులు చెల్లించిన సందర్భంలో రసీదులు సమర్పించాల న్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రయివేటు యాజమాన్యాలు సీట్లు కేటాయి స్తూ పేద విద్యార్థులకూ నాణ్య మైన విద్యాబోధన చేపట్టాలన్నారు. ప్రతి వినియో గదారుడు ఫీజులు చెల్లింపు పుస్తకాలు కొనుగోలు కొనేటప్పుడు రసీదులను తీసుకోవాలని కోరారు విద్యా సంస్థ ఏర్పాటైన సందర్భంలో రూపొందించిన బైలాస్ నిబంధన లు, ఫీజు రెగ్యు లేటరీ అథారిటీ ప్రకారం వసూలు చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. డిటిఒ డి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ యాజ మాన్యాలు పూర్తి ఫిట్నెస్తో వాహనాలు నడపాలన్నారు రహదారి భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మా దిరిగా అనుభవజ్ఞులైన టీచర్లను నియమిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. వినియోగ దారుల పోరం సభ్యులు మాట్లా డుతూ కాలం చెల్లిన బస్సులను నడ పరాదని, ఆటోలలో భద్రతాప రంగా ఓవర్ లోడ్ లేకుండా మెలకువలు పాటించాలని, కార్పొరేట్ పేరు తో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల కు బదులు ప్రయివేటు పబ్లిషర్స్ గైడ్స్ వంటివి విక్రయించడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఫోరం సభ్యులు అరిగెల బలరాం, విద్యా శాఖ డిప్యూటీ డిఇఒ జి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమల్లో కూటమి ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలులో విఫలమైందని జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం పేరవరం శ్రీ వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్ లో జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా సూపర్ సిక్స్ పథకాలు అమలు కంటే అదనంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపడుతున్నామని చెప్పి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ మండల పరిధిలో కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..


ఎఎంసి ఛైర్మన్‌ను సత్కరిస్తున్న ఎంపిడిఒ

ఎఎంసి ఛైర్మన్ వెంకటలక్ష్మికి ఎంపిడిఒ రాజు అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మికి ఎంపిడిఒ ఎ.రాజు సోమవారం తన సిబ్బందితో కలిసి వెళ్లి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు. అలాగే పలువురు రైతులు పుంత రహదారుల కోసం విజ్ఞప్తులు చేస్తున్నారని అన్నారు. ఈ పుంత రహదారులను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందు కృషి చేస్తానని అన్నారు. ఎఎంసి ఛైర్మన్‌గా నియమించినం దుకు ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు, నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాసరావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొత్తపల్లి నగేష్, డిపి రావు, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ఎపిఒ అరుణకుమారి, సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సతీష్ మోహన్, కంప్యూటర్ ఆపరేటర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అన్నక్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలి


అన్నకాంటీన్ నిర్మాణానికి భూమి పూజలో ఎంఎల్ఎ దేవవరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

అన్న క్యాంటన్ల పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. సోమ వారం రాజోలు సాయిబాబా గుడి సమీపాన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో రూ.52 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎంఎల్ఎ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేద వర్గాల అభివద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. పేదలకు, ఇతర ప్రాంతాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి పని మీద వచ్చే వారికి, రిక్షా కార్మికులకు, కులవృత్తి వారి అభ్యున్నతికి అన్న క్యాంటీన్లను ప్రభుత్వం పున్న ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ అభిప్రాయంతో పేదల ఆకలి తీరుస్తూ అన్న క్యాంటీన్లు పెడుతున్నామన్నారు. రాజోలులో త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరక్టర్ గుండుబోగుల పెదకాపు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, జనసేన నాయుకులు దిరిశాల బాలాజీ,పినిశెట్టి బుజ్జి,గుండాబత్తుల తాతాజీ,నామన షన్ముఖి తదితరులు పాల్గొన్నారు.

అమ్మకానికి ఆక్రమణ భూమి

- రూ.లక్షల్లో విక్రయం
- అధికారులకు రాని చలనం

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రభుత్వాలు మారిన ఆక్రమణదారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తూ అమ్మకాలు సాగిస్తున్న అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు. వివరాలు ప్రకారం మండల కేంద్రమైన కాట్రేనికోన లో గత కొంతకాలంగా ప్రభుత్వ భూమి ఆక్రమణల పర్వం యదేచ్ఛగా జరుగుతుంది. గత ప్రభుత్వ హాయంలో ఓల్డ్ అయినాపురం డ్రెయినేజీ వంతెన నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు, మండల పరిషత్ కార్యాలయం నుంచి గేట్ సెంటర్ వరకు ప్రభుత్వ భూమిని కొందరు వ్యాపారులు, రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆక్రమించుకుని చిరు వ్యాపారాలు, సోడాబడ్డీలు నడుపుకుంటూ జీవనం సాగించేవారు. అయితే ఇటీవల ప్రభుత్వ మారడంతో కొంతమంది వ్యాపారులు ఆక్రమించుకున్న భూమిని రూ.లక్షల్లో విక్రయించుకుని జేబులు నింపుకుం టున్నారు. ప్రధానంగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఒక వ్యక్తి తాను ఆక్రమించుకున్న స్థలాన్ని రూ.లక్షల రూపాయలకు విక్రయించగా మరో వ్యక్తి కొనుగోలు చేసి శాశ్వత దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేసుకోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సాక్షాత్తు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లే దారి కావడం సిబ్బంది అనునిత్యము ఆ మార్గ ంపై వెళ్తున్న కళ్లకు గంతలు కట్టుకున్నట్లు చూడడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై మండలానికి చెందిన ఒక వ్యక్తి కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడంతో అధికారు ల్లో అంతర్మాదనం మొదలైంది. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ వివరణ కోరగా గ్రీవెన్స్ లో ఫిర్యాదు రావడం వాస్తవమేనని ప్రభుత్వ భూమిని ఆక్ర మణదారుల విక్రయిస్తే విచారణ చేపట్టి కొనుగోలు చేసిన సంబంధిత వ్యక్తులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సొసైటీ ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం


గుత్తెనదీవిలో పిఎసిఎస్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

ప్రజాశక్తి- ఐ.పోలవరం

గుత్తెనదీవి ,జి.వేమవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద త్రిసభ్య కమిటీ ఛైర్మన్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్లు లంకలపల్లి దుర్గాదేవి, నల్లా సుదర్శనరావు, టిడిపి కూటమి నాయకులు ఆధ్వర్యంలో చోడిశెట్టి బ్రహ్మానందం అధ్యక్షతడ వహించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ తుమ్మల రామ స్వామి, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం తదితరుల సమక్షంలో గుత్తెనదీవి నుండి చిక్కాల శ్రీనివాస్, జి.వేమవరం నుండి పెంటా రవి ప్రసాద్,ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా పండు చంద్రరావు, చింతా కష్ణార్జున, దండుప్రోలు లోవరాజు, మద్దింశెట్టి కోదండ రాముడులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, మోకా ఆనందసాగర్, సాగిరాజు సూరిబాబురాజు, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, కోళ్ల వీరభద్రరావు, లంకలపల్లి మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు


నెలపర్తిపాడులో మహిళల సమస్యలు వింటున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈస ందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

రామచంద్రపురం: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మండలంలోని నెలపర్తిపాడు గ్రామానికి వెళ్లిన మంత్రి వాసంశెట్టి సుభాష్ గ్రామ మహిళలు పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన గొడవర్తి సూర్యలక్ష్మి తన భర్త చనిపోయి అయిదేళ్ల అయిందని ఇప్పటికీ పింఛను రాలేదని మంత్రి దష్టికి తీసుకువచ్చారు. దీనికి మంత్రి కొత్త పింఛన్లు మంజూరైన తర్వాత అందజేస్తామని వివరించారు. కొందరు మహిళలు మంచినీటి ట్యాపులు వెయ్యలేదని మంత్రి దష్టికి తీసుకువచ్చారు. దీంతో గ్రామ కార్యదర్శి పిలిచి రెండు రోజుల్లోగా మంచినీటి ట్యాపులు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా సరిహద్దు తగాదాలు రోడ్లపైన మహిళలు మంత్ర దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్థానిక విఆర్ఒలతో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి సుపరిపాలనపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రావి చెరువులో మొక్కలు నాటిన మంత్రి సుభాష్.

సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం రామచంద్రపురం మండలంలోని నెలపర్తిపాడు రావిచెరువు బాపన చేశారు, మట్లచెరువు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రావిచెరువులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహం గల ప్రాంగణాన్ని అభివృద్ధి పరచాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి ప్రాంగణంలో అభివృద్ధికి, అంబేద్కర్ విగ్రహానికి గొడుగు ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. అనంతరం గ్రామస్తులు తీసుకువచ్చిన కొబ్బరి మొక్కలను ప్రాంగణంలో మంత్రి చేతుల మీదగా నాటారు. కార్యక్రమంలో కుటమి నాయకులు పెంకె సాంబశివరావు, టేకు మోడీ సత్యనారాయణ, కొత్తపెల్లి మొరార్చి, రవ్వ భూషణం, కాటే సుబ్రహ్మణ్యం, దడాల సత్యనారాయణ, పోల్నాటి శ్రీనివాస్, మచ్చ కాసులు, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు :** కూటమి పాలనలో రాష్ట్రాభివద్ధి వేగంగా జరుగుతోందని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ అన్నారు.సోమవారం రాజోలు మండలంలోని శివకోటిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, అప్పారి నాని , చెల్లిబోయిన చంద్ర ,మట్టపర్తి రమేష్, ఆరెమిల్లి భాను, మధుర కృష్ణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


శివకోటిలో పాల్గొన్న బోళ్ల వెంకటరమణ, నాయకులు

విద్యుత్ స్తంభం ఏర్పాటుతో రాకపోకలకు అవస్థ


ఐరన్ స్తంభం వద్ద సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటుచేస్తున్న విద్యుత్ సిబ్బంది

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యుత్ శాఖ నూతన స్తంభం ఏర్పాటుతో మండలంలోని పెదపల్ల మొదటి వార్డులోకి ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ఇప్పటికే గ్రామ పంచాయతీల రహదారులు ఆక్రమణలతో కుంచించుకుపోగా ఇప్పుడు ఈ రహదారులపై విద్యుత్ స్తంభాలను నూతనంగా మార్పులు చేర్పులతో రాకపోకలకు అనేక ఇబ్బందులు ఏర్పడతాయని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పెదపళ్ల మొదటి వార్డులోని పాత విద్యుత్ ఇనుప స్తంభాలు ఉన్నాయని, వాటిని తీసివేసి నూతనంగా సిమెంట్ స్తంభాలు విద్యుత్ శాఖ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ క్రమంలో కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో పాత ఇనుప స్తంభాన్ని తొలగించకుండా రహదారి పైకి విద్యుత్ స్తంభాన్ని నిర్మిస్తూ ఉండడంతో అక్కడివారు గతంలో అభ్యంతరం చెప్పమన్నారు. విద్యుత్ స్తంభం వెనక్కి వేసుకునేలా ఇంటి యజమానిని కూడా అక్కడివారు ఒప్పించినట్లు తెలిపారు. అయినా విద్యుత్ సిబ్బంది స్తంభాన్ని రహదారిపై వేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఈ స్తంభాన్ని వెనక్కి జరిపి వేయాలన్నారు. దీనిపై ఆ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ ను వివరణ కోరగా ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, స్థానికులు ఆందోళన పడవద్దని, పాత ఐరన్ స్తంభం తొలగించి నూతన సిమెంట్ స్తంభాన్ని దాన్ని స్థానంలో నిర్మించే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న రత్నాకర్ తదితరులు

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి - రామచంద్రపురం

దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్న ఎస్‌సి వర్గీకరణ కు వ్యతిరేకంగా నిరంతర పోరాటం కొనసాగిస్తామని దళిత నాయకుడు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.రత్నాకర్ అన్నారు. ఆయన సోమ వారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్‌సి వర్గీకరణ మాదిగల ఓవరాల్ డామినేషన్‌పై దేశవ్యాప్త రాజకీయ కుట్ర జరుగుతుం దన్నారు. ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందన్నారు. .శాంతియు త నిరంతర పోరాటం తప్పదని దీనిపై మాల లంతా ఐక్యంగా పోరాడాలి అని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, తనికెళ్ళ నాని , విన కోటి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు,

నూకాంబిక హుండీల ఆదాయం రూ.4.56 లక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 9 హుండీలను లెక్కించగా రూ.4,56,140 ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి సోమవారం తెలిపారు. ఈ లెక్కింపును రామచంద్రపురం దేవాదాయ శాఖ తనిఖీదారులు బాలాజీ రామ్ ప్రసాద్ సమక్షంలో దేవస్థానం సేవ కమిటీ సభ్యులు గన్ని వెంకట్రావు, దేవస్థానం మాజీ ఛైర్మన్ వైట్ల శేషుబాబు, సొసైటీ మాజీ ఛైర్మన్ కృష్ణమూర్తి సహాయ సహకారాలతో పెద్దపళ్ల బ్రాంచ్ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పర్యవేక్షణలో కమిటీ సభ్యులు లెక్కించారని తెలిపారు. అలాగే ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా యాత్రికుల నుండి తోచిన సహాయ సహకారాలు, సూచనలు, సలహాలు విధివిరిగా విరాళాలు ఇవ్వాలన్నారు. యాత్రికులు అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఇఒ కోరారు. ఈ కార్యక్రమ ంలో జూనియర్ అసిస్టెంట్ కృష్ణ పవన్, అటెం డర్ వీరన్న, ఆలయ సిబ్బంది, వివిధ సేవా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

నేరాలు ఘోరాలు

భర్తపై కత్తిపీటతో దాడి

ప్రజాశక్తి - అమలాపురం

భార్య కత్తిపీటతో దాడిచేసిన ఘటనలో భర్త గాయపడ్డాడు. ప్రభుత్వ పథకం 'తల్లికి వందనం' ద్వారా వచ్చిన డబ్బుల వాడకంపై వివాదం దారుణ ఘటనకు దారి తీసింది. అమలాపురం టౌన్‌లోని సావరం రోడ్డులో నివసిస్తున్న పెనుమాల దుర్గాప్రసాద్ తన భార్యను 'తల్లికి వందనం డబ్బులు ఏమయ్యాయని అని ప్రశ్నించగా, తీవ్ర ఆగ్రహానికి లోనైన ఆమె కత్తిపీటతో భర్తపై దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన దుర్గాప్రసాద్‌ను స్థానిక ప్రభుత్వాసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పథకం ద్వారా వచ్చిన డబ్బులు గతంలో ఎలా ఖర్చు చేశారన్న దానిపై కుటుంబంలో వాగ్వాదం జరిగిందని, అదే ఘర్షణకు దారి తీసిందని తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఎస్ఐ కిషోర్ బాబు మాట్లాడుతూ, పూర్తి వివరాలు సేకరించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని దిగువాసివాడ గ్రామ శివారు తాండవ గట్టు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ.4,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

593 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

యానాం నుంచి ద్రాక్షారామం వచ్చే రోడ్డులో వేగాయమ్మపేట గ్రామ శివారు ఆటోలో తరలిస్తున్న 593 మద్యం సీసాలను ద్రాక్షారామం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను తనిఖీ చేయుచుండగా యానాం వైపు నుంచి వస్తున్న ఆటో ను ఆపి తనిఖీ చేయగా, అందులో 180 ఎంఎల్ 593 మద్యం సీసాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మద్యం బాటిల్స్ ను రవాణా చేస్తున్న యానాంకు చెందిన పత్తి శివ సత్యనారాయణ అలియాస్ శివ పై ద్రాక్షారామ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. మద్యం బాటిల్స్ ను ఆటోను సీజ్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ప్రమాదవశాత్తు జారిపడి మత్స్యకారుని మృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలో జాలరి పేటకు చెందిన సవదల. సత్యారావు (43) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. జాలరిపేటలో నివాసం ఉంటున్న సత్యారావు చేపల వేట చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో చేపల వేట కోసం ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరలో బ్యారేజ్ దిగువన గల కవర్ స్లూయిజ్ వద్దక వెళ్లాడు. వల విసురుతూ ప్రమాదవశాత్తు గోదారిలో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ టి.గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణ కోసం అఖిలపక్షం ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216పై రోడ్డు ప్రమాదాలు నివారించాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది. అనంతరం అఖిలపక్షం నాయకులు టేకుమూడి ఈశ్వర రావు, వల్లు రాజుబాబు, కాశి లక్ష్మణస్వామి, అత్తిలి బాబురావు మాట్లాడారు. కాకినాడ నుంచి తాళ్లరేవు మీదుగా నిర్మిస్తున్న 216 జాతీయ రహదారిని త్వరితగతిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించినప్పటి నుంచి అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివైడర్లు, జంక్షన్లలో యారో మార్కులు, విద్యుత్ లైట్లు వేయకపో వడంతో ప్రమాదాలు అధికంగా జరుగుతు న్నాయని అన్నారు. ఇప్పటికైనా హైవే, రెవెన్యూ, పోలీసు అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, అఖిలపక్ష నాయకులతో సమా వేశం నిర్వహించి తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ పి.త్రినాథరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బొంతు మోహన్, బోనం శ్రీనివాస్, పోతుల రత్న కుమారి, నల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఎయిడెడ్ రక్షణకు ఎస్ఎఫ్ఐ మహా ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మహాధర్నా నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ధర్నా నిర్వహించారు. నగరంలోని ఎంఎస్ఎన్ ఎయిడెడ్, సిబిఎం ఎయిడెడ్, పెద్దాపురం ఎంఆర్ ఎయిడెడ్, అన్నవరం సత్యదేవ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్, జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం యాత్రలో ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలను కాపాడుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు అధికారంలోకి వచ్చాక ఎయిడెడ్ విద్యాసంస్థలను పూర్తిగా పట్టించుకోవడంలేదని విమర్శంచారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆసరాగా నిలుస్తున్న ఎయిడెడ్ కళాశాల లను ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ కళాశాలలుగా గుర్తించి, వాటి బాధ్యతలను స్వీకరించాలని కోరారు. ఎయిడెడ్ విద్యా సంస్థల విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు వాసుదేవ, సాహిత్, ఉపాధ్యక్షులు రాజేష్, గమ్మివేలు, ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి, నగర కమిటీ నాయకులు, కళాశాల కమిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి -మండపేట

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సోమవారం మండపేట మండలం పేకేటిపాకలు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ హయంలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఆయన వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని వారికి ఆయన భరోసా కల్పించారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పథకాలకు కేంద్ర బిందువుగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎంఎల్ఎ తెలిపారు.. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.


పేకేటిపాకలులో నిరహించిన సుపరిపాలన కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల

పి-4పై నిర్బంధం చేస్తే.. బహిష్కరిస్తాం

యుటిఎఫ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

పి-4 కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా కాకుండా, నిర్బంధం చేస్తే బహిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్ర కుమార్ ఎంటివి ఎస్.సుబ్బారావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పి-4 కార్యక్రమంలో సంపన్నులు ముందుకు వచ్చి, పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపునివ్వగా, దీనికి సరైన స్పందన రాకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై నెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐదు కుటుంబాలను, ఉపాధ్యాయులు రెండు కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకోవాలని, రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, పదేపదే ఒత్తిడి చేయడం సరికాదని తెలియజేశారు. ఇప్పటికే పాఠశాలల్లో యోగాడే, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్, ఎస్ఆర్‌కెవిఎం అథారిటికేషన్, విద్యాశక్తి, మధ్యాహ్న భోజన పథకం, టీచర్ హ్యాండ్ బుక్, గ్రీన్ పాస్‌పోర్ట్, 72 రకాల యాప్లు, వివిధ రకాల ఆన్లైన్ వర్కులు మొదలైన బోధనేతర పనులతో, పాఠశాల పని దినాలలో శిక్షణా తరగతులు నిర్వహించడం వలన రెండు నెలలుగా విద్యా బోధన కుంటిబడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పి-4 కార్యక్రమాన్ని బలవంతంగా ఉపాధ్యాయులపై రుద్దితే ఉధృత పోరాటం చేస్తామని, స్వచ్ఛందంగా కాకుండా నిర్బంధం చేస్తే, బహిష్కరిస్తామని హెచ్చరించారు.

హామీకి కట్టుబడి మరుగుదొడ్డి నిర్మాణం

ప్రజాశక్తి -రావులపాలెం

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ గోపాలపురం గ్రామంలో టిడిపి నేతలు ఆదివారం తమ నిబద్ధతను నిరూపించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు నేతత్వంలో, స్థానిక నిరుపేద కుటుంబమైన కుంచనపల్లి సత్యనారాయణ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. చిన్నతనంలోనుంచి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి మరుగుదొడ్డి అవసరమని గుర్తించిన నాగేశ్వరరావు, గత ఎన్నికల సమయంలో ఈ మేరకు హామీ ఇచ్చారు. వాగ్దానాన్ని మరిచిపోకుండా, తగిన సాహాయం అందజేసి మరుగుదొడ్డి నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి నేతలు ఆనే సుబ్బారావు, ఓదురి శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్, అనే పద్దయ్య, ఓదూరి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు మాట్లాడుతూ (రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం) కింద ప్రభుత్వ ఖర్చుతో ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు. కార్పొరేట్, ప్రయివేటు యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా తూర్పు గోదావరి జిల్లా నాయకులు పివైఎల్‌వి.భీమా శంకరం, రాజా రెడ్డి, కె.శివ, వి.నాగరాజు, కె.నవీన్, కె. రవి, ఎం.పెద్ద, ఫణీంద్ర, పార్థు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి తోటకు అభినందన

ప్రజాశక్తి - మండపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన మండపేట వైసిపి ఇంచార్జ్, ఎంఎల్ సి తోట త్రిమూర్తులకు సోమవారం మండపేట పార్టీ కార్యాలయంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దూలం వెంకన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు. శాసనసభ కమిటీలో అత్యంత కీలకమైన సబార్డినేట్ కమిటీ ఛైర్మన్ గా ఆయనను నియమించడంపై పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోటను సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అద్దంకి రమణ, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. గోకవరంలో సుమారు 25 మందికి రూ.14,81,461 చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజవర్గంలో ఇప్పటివరకు 350 మందికి సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. పార్టీలకతీతంగా అందర్నీ కూటమి ప్రభుత్వం ఆదుకుంటున్నారు. సంక్షేమ పథకాల అమల్లోనే పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎపి పాఠశాల విద్య డైరెక్టర్ సూచనల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, మేనేజ్ మెంట్‌లలో పని చేస్తున్న ఆసక్తిగల అర్హులైన వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీలు) తమ నామినేషన్లను జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆగస్టు 4వతేదీ మధ్యాహ్నం 12 గంటల్లోగా అందించాలన్నారు. గతంలో ఒక పర్యాయము జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలుగా పనిచేసిన వారు అనర్హులన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -మామిడికుదురు

పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ పురస్కరించుకుని సోమవారం మామిడికుదురు దీప్తి పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటుతూ సేవ్ నేచర్ సేవ్ ఎర్త్ అంటూ నినాదాలు పలి కారు. ప్రకృతిని కాపాడుకోవడం మన ధర్మం, ఎటువంటి కలుషితాలు లేకుండాకాపాడు కుందాం అని విద్యార్థులు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిది

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిదని రాజమహేంద్రవరం అర్బన్ ఎంఇఒ-2 రమారజని అన్నారు. స్థానిక అశోక థియేటర్, అన్నపూర్ణమ్మ పేటలో గల నేషనల్ సీనియర్ బేసిక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ చొరవతో ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయ్యిందన్నారు. ఆయన సూచనతోనే ఐడిబిఐ బ్యాంకు వారు సిఎస్ ఆర్ నిధులు రూ.1.75 లక్షలతో పాఠశాలకు మౌలిక సదుపాయాలు సమకూర్చారని హెచ్ఎం డాక్టర్ ఎ.రామకృష్ణారావు తెలిపారు. ఈ మేరకు రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, రమణారెడ్డి, కృష్ణమోహన్, రాధామణి, సిఆర్ఎమ్‌టి జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 191 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి 191 అర్జీలను స్వీకరించామని డిఆర్ఒ టి.సీతారామమూర్తి తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఆర్.ప్రేమ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి, జాయింట్ డైరెక్టర్ ఎల్.అప్పలకొండ, డిఆర్‌డిఎ పీడీ మూర్తి లతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిష్కారంతో సంతృప్తి చెందక రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ 71 , పోలీస్ 34, పంచాయతీ రాజ్ 28, ఇతర శాఖలకి చెందిన 58 అర్జీలను స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరికరేవులలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి - బిక్కవోలు

అరికరేవుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి అనపర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఏడాది కాలంలో చేసిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఏడాది కాలంలో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.4,77,37,000 ఖర్చు చేశామన్నారు. ఈ మేరకు ముద్రించిన కర పత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రీసర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో చినకొండేపూడి, రఘుదేవపురం గ్రామ పంచాయతీల వద్ద రీ సర్వే గ్రామ సభను తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామాల సరిహద్దులు, అలాగే ప్రభుత్వ భూములకు సంబంధించిన రీ సర్వే చేపట్టనున్నట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సర్వే ద్వారా గ్రామ సరిహద్దులను, ప్రభుత్వ భూములను మరింత స్పష్టంగా గుర్తించి నమోదు చేయనున్నారు. ఈ కార్యక్రమం భూ రికార్డుల ప్రక్షాళనకు ఎంతగానో దోహదపడుతుందని అధికారులు వెల్లడించారు. గ్రామస్తులు ఈ సమావేశానికి హాజరై రీ సర్వే ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.

గిరిజన బాలుర వసతిగృహంలో జెసి తనిఖీలు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలోని గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ వసతిగృహాన్ని జెసి ఎస్.చిన్నరాముడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకి అందజేస్తున్న మెనూను, వండిన వంటకాలను పరిశీలించారు. మెనూను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ విషయంలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా నిర్వహించడంపై దృష్టి పెట్టాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా డిఎస్‌పి శ్రీకాంత్

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కోరుకొండ డిఎస్‌పి శ్రీకాంత్

ప్రజాశక్తి-గోకవరం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరుకొండ డిఎస్‌పి శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. కొత్తపల్లిలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఆదర్శ ప్రైమరీ అండ్ హై స్కూల్‌లను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక యువతను కలిగిన దేశం భారతదేశం అన్నారు. నేటి ఆధునిక యుగంలో యువత తెలిసితెలియక కొన్ని ఇబ్బందుల్లో పడుతుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. తెలియని వ్యక్తులు, తెలియని నెంబర్స్ నుంచి వచ్చిన మెసేజ్‌లను ఓపెన్ చేయరాదన్నారు. దానివల్ల వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడుతుందని తెలిపారు. దొంగిలించిన వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండి, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే డ్రైవింగ్ చేయాలన్నారు. బైకులు నడిపేటప్పుడు హెల్మెట్‌ను ధరించాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నా, విక్రయిస్తున్నా 1972 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అవగాహన కల్పించడానికి అవకాశం ఇచ్చిన ఆదర్శ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సిఐ సత్యకిషోర్, గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది, వైస్ ప్రిన్సిపల్ సుజిని, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు, డైరెక్టర్ సంతోష్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.25 వేల సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

బాధిత కుటుంబానికి యువ శెట్టి బలిజ సంఘం సోమవారం రూ.25 వేల సాయం అందజేశారు. చిన్నగుళ్ళపాలెం గ్రామానికి చెందిన మామిడిశెట్టి దుర్గాప్రసాద్ కొన్ని నెలల క్రితం కేన్సర్‌తో తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దుర్గాప్రసాద్ వైద్యం కోసం కుటుంబం చాలా ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. ఈ నేపథ్యంలో, చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన ఆ బాలికల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మండల యువ శెట్టిబలిజ సంఘం వారు మానవత్వాన్ని చాటుకుంటూ రూ. 25 వేలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముషినివెంకట రమణ, యనమదల శ్రీనివాస్, బొక్కా ప్రసాద్, కొప్పిశెట్టి వాసు, కడలి పార్థసారధి, దంగేటి సాయి, శీలం కొండబాబు, కడలి భీమా, మామిడిశెట్టి బాలాజీ, కముజు తాతాజీ, రాయుడు బాబి తదితరులు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న మండల యువ శెట్టి బలిజ సంఘం

సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

నారాయణ స్కూల్లో ఘనంగా ఇన్‌స్టిట్యూట్‌శర్మనీ వేడుకలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

సమాజావృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. పట్నంలోని నారాయణ స్కూల్లో సోమవారం ఇన్స్టిట్యూట్ శర్మని వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు చిన్నతనం నుండి అలవర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మార్చిఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎజిఎం శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎస్.మూర్తి, సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ నుంచి ఆర్ఎస్ టి.రాధాకృష్ణ, ప్రవీణ్ కుమార్, డీన్ బాలసుబ్రమణ్యం, నందీశ్వరరావు, ఎఐ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు

5న విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా

కార్యాచరణపై నేడు సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

వామపక్ష పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 5న అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలకు పిలుపునిచ్చామని సిఐటియు, ఎఐటియుసి, వ్యవసాయ, కార్మిక, రైతు, కౌలు రైతు, విద్యార్థి యువజన మహిళ ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజావేదిక పేరున జరపాలని నిర్ణయించుచడమైనదనీ అందులో భాగంగా ఉమ్మడి కార్యాచరణ రూపొందించడం కోసం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అమలాపురం సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద జరుగు సమావేశానికి ప్రజాసంఘాల జిల్లా బాధ్యులందరూ హాజరు కావలసిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు.

కోటిపల్లి వద్ద వరద ఉధృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోదావరి నది లో వరద నీటి ఉధృతి ప్రవాహం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో గోదారమ్మ నిండు కుండలా ప్రవహిస్తుంది. కోటిపల్లి రేవులో సోమవారం సాయంత్రానికి స్నాన ఘట్టాలు మునిగిపోయాయి. ఇప్పటికే గత పది రోజులుగా పడవ ప్రయాణాలు , పంటు ప్రయాణాలు రద్దు చేశారు. ఇక స్నాన ఘట్టాలు మునిగిపోవడంతో భక్తులు ఎవరు కోటిపల్లి రేవులో స్నానాలు ఆచరించవద్దని అధికారులు హెచ్చరించారు.


దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రాజమహేంద్రవరానికి చెందిన కాలెపు సూర్య సింహాచలం, వీరలక్ష్మి దంపతులు రూ.10వేలు, కాలెపు అప్పన రత్నం, స్వాతి దంపతులు రూ.10 వేలు విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. దాతలస్వామివారి చిత్రపటాలు అందజేశారు.

అంగరల్లో వైభవ వెంకన్న ఆలయానికి ..

కపిలేశ్వరపురం : అంగర శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత అన్నదానికి రూ.11,111 విరాళాన్ని అదే గ్రామానికి చెందిన యర్రంశెట్టి చంద్రరావు, గంగాలక్ష్మి దంపతులు, కుమార్తె శ్రీలక్ష్మి, కుమారుడు సత్యసాయిరామమణికంఠ అందజేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. దాతలను ఆలయ అర్చకులు కె.బాల బాలాజీ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవ ప్రత్యేక అనుబంధం

కాకినాడ జిల్లా

జులై 2025

Advt.feature



నరికిన తాడిచెట్లను మోసుకొస్తున్న పాత పెద్దాపురానికి చెందిన దళితులు

శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీక...

ఉయ్యాళ్ల తాళ్లోత్సవం

ప్రజాశక్తి -పెద్దాపురం

శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకగా నేటికీ మరిడమ్మ అమ్మవారి ఊయాళ్ల తాళ్లోత్సవం కొనసాగుతోంది. ఆషాడ మాసానికి ముందు వచ్చే జ్యేష్ట పౌర్ణమి రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహి స్తారు. ఈ ఉత్సవంలో అట్టడుగు వర్గాలకు చెందిన వారే కాకుండా వివిధ చేతి వృత్తులవారు, వ్యవసాయదారులు సమిష్టిగా భాగస్వాములవ్వడం విశేషం. మరిడమ్మ అమ్మవారి జాతర ఈ ఉయ్యాళ్ల తాళ్లోత్స వంతోనే ప్రారంభమవుతుంది. సంవృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండా లని, భావనతో ప్రజలు ఈ ఉయ్యాళ్ల తాళ్లోత్సవంలో మమేకమవుతారు. ఈ ఉయ్యాళ్ల తాళ్లోత్సవం జరిగే ముందురోజు పాత పెద్దాపు రానికి చెందిన డప్పు కళాకారుడు దండోరా వేసి ఉత్సవం గురించి ప్రచారం చేస్తారు. ఆ రోజు రాత్రే ఏ తాడిచెట్లను ఉయ్యాళ్ల తాళ్లకు ఉప యోగిస్తారో ఆ తాడిచెట్ల మొదళ్ల వద్ద నైవేథ్యంతో ఉపారం పెడతారు. మరుసటిరోజు పాతపెద్దాపురానికి చెందిన దళితులు వారసత్వంగా ఈ నరికిన తాటిచెట్లను మోసుకు రావడానికి సిద్ధ పడతారు. మరిడమ్మ ఆలయం నుంచి గరగలు, డప్పులు, కళా కారులు భాజభజంత్రీలతో బయల్దేరి తాడిచెట్ల



వద్దకు వెళ్లతారు. అక్కడ వంశపారంపర్యంగా రజక వృత్తిదారులు చెట్లను నరుకుతారు. వాటిని దళితులు ఆలయం వరకూ మోసు కొచ్చే కార్యక్రమమే ఉయ్యాళ్ల తాళ్లోత్సవం. డప్పులు, గరగల నృత్య విన్యాసాల మధ్య ఈ తాడిచెట్లను సంప్రదాయంగా కొన్ని వీధుల మీదుగా మోసుకొస్తారు. దారి పొడవునా ఈ తాడిచెట్లకు మహిళలు పసుపు, కుంకుమలతో పూజలు చేసి బిందెలతో నీళ్ల పోస్తూ సంవృద్ధిగా వర్షాలు కురవాలని మొక్కు కుంటారు. ఈ ఉయ్యాళ్లతాళ్లను మరిడమ్మ ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీస్థలం వద్దకు తీసుకొచ్చిన తర్వాత వంశ పారం పర్యంగా వస్తున్న ఆచారం ప్రకారం దూళ్ల వీర్రాజు కుటుంబీకులు గోతులు తవ్వుతారు. ఈ గోతుల్లో రెండు ఊయ్యాళ్ల తాటిచెట్లను పాతుతారు. శెట్టిబలిజ కులానికి చెందిన దెయ్యాల సుబ్బారావు కుటుంబీకులు తాడిచెట్లకు ఉయ్యాళ్లతాళ్లను కడతారు. పెద్దాపురం కుమ్మరవీధికి చెందిన కుమ్మర కుల స్తులు ఉయ్యాళ్ల తాడిచెట్టు వద్ద కొత్త కొండలో అన్నం నైవేథ్యం పెడతారు. అనంతరం డప్పులు, గరగలు అర్థరాత్రి సమయంలో ఊరులోని నాలుగు మూలలకు వెళ్లి నైవేథ్యం పెట్టి పూజలు చేస్తారు. దీన్ని కట్టు అంటారు. అక్కడ నుంచి తాటిచెట్ల వద్దకు వచ్చిన తర్వాత ఊయ్యాలపై ఆత్రేయపురం మండలం అంకంపాలానికి చెందిన చింతపల్లి వెంకట్రావు కుటుంబీకులు కూర్చోగా ఆలయ ప్రధాన ఆషాధి(పూజారి) అమ్మవారి తల్లిగరగను ఆయన ఒడిలో పెట్టి మూడుసార్లు ఉయ్యాళ్లను ఊపుతారు. అనంతరం అమ్మవారి 12 సాధారణ గరగలు ఆయన ఒడిలో ఒకదాని తర్వాత ఒకటి పెట్టి ఊపుతారు. డప్పుల విన్యాసాలు, గరగల నృత్యాలు, భాజాబజింత్రీలు మధ్య ఊయ్యాళ్ల తాళ్లోత్సవం అత్యంత వైభవంగా ముగుస్తుంది.

వైభవంగా మరిడమ్మ అమ్మవారి జాతర

ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి

ప్రజాశక్తి - పెద్దాపురం



మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. జూన్ 25న ప్రారంభమైన ఈ ఉత్సవాలు జులై 31 వరకు జరుగుతాయన్నారు. జాతరకు పగడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. 24వ తేదీ రాత్రి జాగరణ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని రథంపై ఊరేగించారని తెలిపారు. జానపద, ప్రాచీన కళారూపాలు ప్రదర్శించారన్నారు. పెద్దాపురం పట్టణ వాసులే కాకుండా పలు గ్రామాల ప్రజలు వచ్చి తిలకించారని తెలిపారు. జాతరకు వచ్చే యాత్రికులందరూ అమ్మవారిని దర్శించుకునేలా క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు కల్పించామన్నారు. యాత్రికులకు మంచి నీటి ఏర్పాట్లు, వృద్ధులు, పిల్లలకు పాలు అందజేస్తున్నామని తెలిపారు. అలాగే దాతల సహకారంతో మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఆలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించామన్నారు. జాతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని 30 మంది అదనపు సిబ్బందిని నియమించామన్నారు. అలాగే దేవాదాయ శాఖ వివిధ ఆలయాలకు చెందిన 12 మంది సిబ్బందిని ఇక్కడికి కేటాయించిందన్నారు. ప్రతి ఆది, మంగళ, గురు వారాల్లో జాతరకు వచ్చే యాత్రికుల రద్దీ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు డిపోల నుంచి ప్రత్యేక ఆర్‌టిసి సర్వీసులు నడిపారన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. జాతరకు వచ్చే యాత్రికులను దష్టిలో పెట్టుకుని ఆలయ కాలక్షేప మండపంలో వివిధ కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

సమిష్టి జీవన ప్రతీకలు... గ్రామ దేవతలు



ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రాచీన సామాజిక సమిష్టి జీవనప్రతీకలే గ్రామదేవతలుగా నేటికీ పూజలందుకోవడం విశేషం. సమాజం పైనా, కుటుంబం పైనా పురుషుని పెత్తనం ప్రారంభం కాకముందు మాతృస్వామిక వ్యవస్థలో పుట్టిన దైవభావానికి ప్రతీకలే ఈ గ్రామదేవతలు. పెళ్లిళ్లు, కుటుంబ వ్యవస్థలేని ప్రాచీన మాతృస్వామిక వ్యవస్థలో ఆహార భద్రత, ఆహారం పంపిణీ, ఇంటి నిర్వహణ, పిల్లలను పెంచడం వంటి సమస్థం మహిళలే నిర్వహించేవారు. ఆనాటి సమాజంలో పిల్లలను కంటికిరెప్పలా తల్లిమాత్రమే సంరక్షించేది. పురుషునికి ఏమాత్రమూ బాధ్యతలు లేవు. ప్రకృతి వైపరీత్యాలు, తుపానులు, అగ్నిప్రమాదాలు వంటి పెనుముప్పులు సంభవించినప్పుడు ఆనాటి ప్రజలమదిలో పుట్టిన అమ్మతల్లులే ఈ గ్రామదేవతలు. సమాజ నిర్వహణలోనూ అందరినీ ఆదుకోవడంలోనూ ప్రధానపాత్ర మహిళే వహిస్తున్నందున ఆనాటి ప్రజల హృదయాల్లో తమను ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించే దైవం మహిళగానే ఉద్భవించింది. ఆనాటి నుంచి రాయి, రప్ప, చెట్టు, పుట్ట అమ్మతల్లులుగా పూజలందుకుంటున్నాయి. కాలక్రమేణ అమ్మ తల్లులు గ్రామాలేర్పడిన తర్వాత, కుటుంబ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత గ్రామదేవతలుగా పిలవబడుతున్నారు. అనంతరం కాలంలో సమాజ పరిణామక్రమంలో వ్యవసాయం, చేతివృత్తులు అభివృద్ధి చెంది గ్రామీణవ్యవస్థ పటిష్టమైన తర్వాత గ్రామదేవతల ఉత్సవాలను నిర్వహించే సంస్కృతి ప్రారంభమైంది.

పురాణాలు పుట్టకముందే గ్రామదేవతలు

పురాణాలు పుట్టకముందు నుంచి గ్రామ దేవతలు భారతీయ సమాజంలోని అన్ని అంగాల్లోనూ పూజలందుకుంటున్నారు. అందుకే గ్రామదేవతల ఉత్సవాలు తిథులు, నక్షత్రాలు, ముహూర్తాలు వంటి జోలికి పోకుండా అమావాస్య, పౌర్ణమి వంటి ప్రాచీన ప్రజల గుర్తింపు పొందిన రోజులనే నిర్ణయిస్తారు. ఆనాటి సమాజంలో ఆయా ప్రాంతీయ, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల ప్రజలు ఈ గ్రామదేవతల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

సమిష్టితత్వానికి ప్రతీకలు గ్రామదేవతలు

గ్రామదేవతుల సమిష్టితత్వానికి ప్రతీకలుగా నేటికీ కొనసాగుతున్నారు. భారతీయ సమాజంలో నేటికీ కొనసాగుతున్న సమిష్టి భావానికి ప్రతీకగా భావించొచ్చు. పురాణ దేవతలను లక్ష్మీదేవి, పార్వతీదేవి, సరస్వతీ దేవి అని కొలుస్తూ పూజిస్తారు. కానీ గ్రామదేవతలను మరిడమ్మ, సత్తెమ్మ, నూకాలమ్మ, పరదేశమ్మ, పోలేరమ్మ, గొంతాలమ్మ, రావులమ్మ, తదితర పేర్లతో పిలుస్తారు. అమ్మ అంటే అందరినీ ఒకేలా చూసే భావానికి నిదర్శనం. ఈ గ్రామదేవతలను గ్రామంలోని కులాలతో సంబంధం లేకుండా అందరూ పూజిస్తారు. తమ గ్రామం బాగుండాలని, ఎవ్వరూ రోగాలబారిన పడకుండా తమను రక్షించాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు గ్రామదేవతల ఉత్సవాలు నిర్వహిస్తారు. అదే పురాణ దేవతలనైతే 'నేను, నా కుటుంబం బాగుండాలి, నేను అభివృద్ధి చెందాలి' అనే భావజ్ఞానంతో కూడిన వ్యక్తిగత ప్రయోజనం నేపథ్యంలో పూజలు జరుపుతారు. ఇందులో సమిష్టితత్వానికి చోటు ఉండదు. కులవ్యవస్థ, వృత్తివ్యవస్థ బలీయమైన కాలంలోనూ ఒక గ్రామంలోని ఒక ప్రాంతం వారు, లేదా ఒక కులం వారు ప్రత్యేకంగా గ్రామదేవత సంబరాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

పెద్దాపురం గ్రామదేవత మరిడమ్మ

పెద్దాపురంలో రాచరిక వ్యవస్థ ప్రారంభం కాకముందే మరిడమ్మ ఉందని పూర్వీకుల నుంచి వినిపిస్తున్న భావన. పట్టణానికి ఉత్తరం వైపున ప్రవహిస్తున్న ఏలేరునదిని ఆనుకుని అనేక గ్రామాలున్నాయి. అలాగే పెద్దాపురం పట్టణం ఏలేరు నదిని ఆనుకుని నిర్మిస్తారు. నేటికీ ఏలేరు నదిని ఆనుకుని ఉన్న పట్టణాన్ని పాతపెద్దాపురంగా పిలుస్తున్నారు. పెద్దాపురాన్ని పాలించిన రాజులు పెద్దాపురం పట్టణానికి పడమరవైపు ఉన్న పాండవుల మెట్ట, గవ్వల మెట్టను రక్షణ దుర్గాలుగా ఏర్పాటుచేసుకున్నారు. వీటికి సమీపంలోనే కోటను నిర్మించుకున్నారు. ఇప్పుడు మరిడమ్మ అమ్మవారి ఆలయం ఉన్న ప్రదేశం ఒకప్పుడు అడవిగా ఉండేది. అప్పటికే కూడలిగా ఉన్న పెద్దాపురం చుట్టుపక్కలా అనేక ప్రాంతాల్లో పేరు, ప్రఖ్యాతలు పొందింది. ఈ గ్రామవాసులే కాకుండా చుట్టుపక్కలా ఉన్న ప్రాంతాల వారు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చేవారు. కొయ్యబొమ్మ రూపంలో ఈ అమ్మవారు పూజలు అందుకునేదని ప్రజలు అనుకునేవారు. ఈ ప్రాంతంలో నీటిసమస్య తీవ్రంగా ఉండేది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన యాత్రికులు వేసవిలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. వత్సవాయి రాజుల ఆస్థానంలో సైనిక విభాగంలో పనిచేసే మానోజీరావు ఒకరోజు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చి అక్కడ మంచినీటి కష్టాలను చూసి నీటిసమస్య పరిష్కారానికి ఆలయం సమీపంలో మంచినీటి చెరువును తవ్వించారు. నేటికీ ఆ చెరువును మానోజీ చెరువుగా పిలుస్తున్నారు. కాలక్రమంలో తాటాకుల గుడిలో కొయ్య బొమ్మగా మరిడమ్మ అమ్మవారు ఉండేవారు. అనంతరం ఆలయ విస్తరణ, గోపురాలు, అనేక మార్పులతో ప్రస్తుతం రాష్ట్రంలో ప్రసిద్ధ గ్రామదేవత ఆలయంగా పేరుపొందింది. రాచరిక వ్యవస్థ అనంతరం పెద్దాపురం పట్టణంలో వ్యవసాయరంగం, పారిశ్రామికరంగం పురోభివృద్ధిలో భాగంగా పెద్దాపురం పట్టణం నలువైపులా విస్తరించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి అనేక కుటుంబాలు పెద్దాపురం పట్టణానికి వలసలొచ్చాయి. ఈవలస వచ్చినవారిలో వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు, చేనేత కార్మికులు ఉన్నారు. వీరి రాకతో పెద్దాపురం పట్టణం నలువైపులా విస్తరించి అనేక పేటలుగా అభివృద్ధి చెందింది. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో తమతమ గ్రామాల్లో తమ పూర్వీకులు పూజించిన గ్రామదేవతలను ప్రతిష్టించుకుని పూజలు చేసినప్పటికీ ప్రధాన గ్రామదేవతగా మరిడమ్మ అమ్మవారిని కొలవడం మానలేదు. అంతేకాకుండా మరిడమ్మ అమ్మవారి జాతర జరిగే నెలరోజులపాటు ఆయా ప్రాంత ప్రజలు ప్రత్యేక సంబరాలు నిర్వహించి అమ్మవారి పట్ల తమకున్న భక్తిని ప్రదర్శించుకుంటున్నారు.



గ్రామీణ హృదయ స్పందనలే జానపద కళారూపాలు




పులి వేషం

ప్రజాశక్తి -పెద్దాపురం

మాతృస్వామిక వ్యవస్థలో పుట్టుకొచ్చిన గ్రామదేవతల సంబరాలు నేటి ఆధునిక సమాజంలోనూ కొనసాగడం విశేషం. నేటి ప్రపంచీకరణ విస్తరణలో పురాతన కాలంలో పుట్టిన అనేక కళారూపాలు, శాస్త్రీయ, జానపద కళారూపాలు కనుమరుగవుతుంటే కొన్ని కళారూపాలు మాత్రం నేటికీ జనంతో రక్షించబడుతున్నాయి. అందుకు కారణం గ్రామదేవతల జాతరలు, ఉత్సవాలు నేటికీ కొనసాగడమే. ఒక రకంగా చెప్పాలంటే గ్రామదేవతల జాతరలు ప్రాచీన జానపద కళారూపాల పరిరక్షణ వేదికలుగా పాత్రలు నిర్వహిస్తున్నాయి. నేటికీ జానపద కళారూపాలను కాపాడుకుంటూ వస్తున్నాయి ఈ జాతరలే. జానపద కళారూపానికి ఊపిరి సమిష్టితత్వమైతే శాస్త్రీయ కళారూపాలకు హృదయం, వ్యక్తిగత ప్రతిభ. అందుకే శాస్త్రీయ కళారూపాన్ని తిలకించిన, హృదయం స్పందించాలంటే మనకు ఆ కళారూపాల శాస్త్రీయతపై ప్రవేశం ఉండాలి. అందుకే వీటిని తిలకించిన వారిలో కొందరు మాత్రమే ఆ కళారూపాలను ఆస్వాదించ గలుగుతారు. జానపద కళారూపాలు సమిష్టితత్వానికి నిదర్శనం. అందుకే వీటిని తిలకించిన వారందరూ ఆ కళారూపాల భావవేశంలో మమైకమవుతారు. సమిష్టి ఆనందంలో భాగస్వాములవుతారు. పెద్దాపురం మరిడమ్మ జాతర సందర్భంగా జరిగే జాగరణోత్సవంలోనూ, అన్ని ప్రాంతాల వారు నిర్వహించే సంబరాల్లోనూ ఈ జానపద కళారూపాలు నేటికీ ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. పెద్దాపురం పట్టణంలోని కొత్తపేటలో 2, శెట్టిగపేట, పాశీలవారి వీధి, కుమ్మరవీధి, వరహాలయ్యపేట, నువ్వులగుంట వీధి, కబడ్డీ వీధి, బంగారమ్మ గుడివీధి 2, వ్యాపారపుంత, పాతపెద్దాపురం, కాకర్లవారి వీధి, తదితర ప్రాంతాల వారు నేటికీ ఈ సంబరాలను నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు రూ.లక్షల్లో వ్యయం చేసి ఈ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించడం విశేషం. సంబరాలు జరిగే రోజున వారి బంధుమిత్రలందరినీ ఆహ్వానించడంతో సంబరాలు జరిగే ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ సంబరాలను అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన యాత్రికులు, పట్టణవాసులే కాకుండా పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తండోపతండాలుగా వచ్చి తిలకించి ఆనందించడం విశేషం.



తప్పెటగుళ్లు



గరగలు



హరికథ



శక్తి వేషం



బండ్ల వేషాలు





మరిడమ్మకు రెండు జాగరణ ఉత్సవాలు

ప్రజాశక్తి -పెద్దాపురం

ఏ గ్రామంలోనైనా గ్రామదేవత జాతరకు సంబంధించి ఒక జాగరణ ఉత్సవం మాత్రమే జరుగుతుంది. పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి మాత్రం ఒకేరోజు రెండు ప్రాంతాల్లో రెండు జాగరణ ఉత్సవాలు జరగడం విశేషం. కొత్తపెద్దాపురం ఏర్పడ్డాక ముందు పాతపెద్దాపురం వాసులే మరిడమ్మ అమ్మవారికి సంబంధించి జాతరలు, ఉత్సవాలు, జాగరణ ఉత్సవాలు నిర్వహించేవారు. కాలక్రమేణ పెద్దాపురం పట్టణం ఏర్పడటంతో మరిడమ్మ అమ్మవారి ఆలయం అభివృద్ధి చెంది ఆదాయం పెరిగింది. 1952 తర్వాత ఈ ఆలయాన్ని దేవాదాయ, ధర్మాదాయశాఖ అధీనంలోకి వెళ్లింది. అప్పటి వరకూ మరిడమ్మ అమ్మవారి జాగరణ ఉత్సవాన్ని పాతపెద్దాపురం వాసులే నిర్వహించేవారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ అధీనంలోకి వెళ్లిన తర్వాత ఆలయం వద్దనే దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యాన ఈ జాగరణ ఉత్సవం నిర్వహించడం ప్రారంభమైంది. అయినప్పటికీ పాతపెద్దాపురం వాసులు తరతరాలుగా తాము ఈ జాగరణ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామనే భావంతో ఆలయం వద్ద దేవాదాయశాఖ జాగరణ ఉత్సవం చేసినప్పటికీ పాతపెద్దాపురంలో అదేరోజున జాగరణ ఉత్సవాన్ని అత్యంతవైభవంగా నిర్వహిస్తున్నారు. సంప్రదాయం ప్రకారం మరిడమ్మ అమ్మవారి గరగలు జాగరణ రోజున పాతపెద్దాపురం వెళ్లి పాతపెద్దాపురంలోని సత్తెమ్మగుడి వద్ద గరగలకు పాన్పువేసి అక్కడ జాగరణ ఉత్సవం ప్రారంభమైన తర్వాత అదే గరగలను మరిడమ్మ అమ్మవారి ఆలయానికి తీసుకొస్తారు. ఆ తర్వాత ఇక్కడ జాగరణ ఉత్సవం ప్రారంభమవుతుంది. పాతపెద్దాపురం వాసులు నేటికీ తమ సొంత డబ్బులు లక్షలాది రూపాయలను ఉత్సవాన్ని నిర్వహించడం విశేషం. ఈ ఉత్సవంలో బండ్లవేషాలు, సాముగరిడీలు కాళికానృత్యాలు, పెద్దపులి ఆటలు, తప్పిడిగుళ్లు, తదితర ప్రాచీన జానపద కళారూపాలు ఏర్పాటుచేయడంతో ఈ జాగరణ ఉత్సవం నేటికీ



ప్రజల మన్ననలు పొందుతుంది. ఈ సందర్భంగా ప్రాంతవాసులు మాట్లాడుతూ తాము ఎప్పటికీ ఈ జాగరణ ఉత్సవాన్ని నిర్వహిస్తామని ప్రకటించడం విశేషం.



ఆర్‌డిఒకు ప్రసాదాన్ని అందిస్తున్న ఎసి

మరిడమ్మను దర్శించుకున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి మరిడమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంటె ఎసి విజయలక్ష్మి ఇతర సిబ్బంది ఉన్నారు.

ఘనంగా బుక్కా సంబరం

పెద్దాపురం : మరిడమ్మ జాతర లో భాగంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్. కే విజయలక్ష్మి పర్యవేక్షణలో మరిడమ్మ అమ్మవారి బుక్కా సంబరం ఘనంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారంలో భాగంగా గరగల నృత్యాలు తో బుక్కా రంగులు చలు ్లకుంటూ అత్యంత వైభవంగా ఈ బుక్కా సంబరాన్ని నిర్వహించారు. సంబరం లో భాగంగా ఆలయం వద్ద ప్రారంభించిన ఈ ఉత్సవం ఆనవాయితీ గా మెయిన్ రోడ్, మరికొన్ని ప్రదేశాల మీదుగా కొన్ని వీధులు మీదుగా గరగల నృత్యాలతో ఈ సంబరాన్ని నిర్వహించి మరిడమ్మ